హైదరాబాద్ వార్త



## తెలుగు లలితకళాతోరణంలో 3వేల కళాకారులతో సకల కళల సమ్మేళనం



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సకల కళల సమ్మేళానికి ఆహ్వానిస్తున్న గిరి తదితరులు

**నాంపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**

నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని తెలుగు లలితకళాతోరణంలో 3వేలమంది కళాకారులతో సకల కళల సమ్మేళనాన్ని పెద్దయెత్తున ఉగ్రూతలూగించే విధంగా ఘనంగా నిర్వహించనున్నట్లు నటరాజ్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లగిరి మీడి యా తెలిపారు. నానాటికీ కనుమరుగైపోతున్న జానపద కళలను కాపాడుకోవా ల్సి న తమ వంతు బాధ్యతగా ఈ సమ్మేళనాన్ని చిందు యక్షగానం, కాటిపాపలు, బుడగజంగాలు, పెద్దమ్మలోల్లు, బైండ్లవారు, శారదకాన్రు, బుర్రకథ, ఒగ్గుకథ, బుడిబుక్కలవారు, గంగిరెద్దులవారు ... తదితర అనేక అపురూపమైన కళలను రాష్ట్ర నలుమూలల నుండి జానపద కళాకారులతో వారి వేషధారణలతో ప్రదర్శన లు జరుపనున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి సవివరపరచగా ఆయన నిండు మనస్సుతో అభినందించి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రయ్యేందుకు అంగీకరించారని పేర్కొన్నారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఫిబ్రవరి 15న అంగరంగ వైభవంగా ముఖ్యమంత్రి సమక్షంలో ఆయా జానపద కళలను ప్రదర్శి స్తామని గిరి తెలిపారు. ముఖ్యమంత్రితోపాటు పలువురు మంత్రులను కూడా ఆహ్వానిస్తున్నట్లు వివరించారు.










## మువ్వన్నెల వెలుగులు

**హైదరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త**

గణతంత్ర వేడుకలకు నగరం సిద్ధమైంది. మూడు రంగులత జెండాలతో మురవ నుంది. శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా సచివాలయం, అసెంబ్లీ భవనం, చార్మినార్, గోల్కొండ, కాచిగూడ రైల్వే స్టేషన్, సంచాలన భవన్, గన్‌పార్కును మువ్వన్నెల విద్యుద్దీపాలతో త్రివర్ణాలను తలపించేలా ముస్తాబు చేశారు. గురువారం రాత్రి కనిపించిన ఆ వెలుగు జిలుగుల తళుకులే ఇవి.

## ఉప్పల్‌లో ఉత్కంఠ పోరులో ఉరిమిన ఉత్సాహం





### ఉప్పొంగిన అభిమానం



**హైదరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త**

ఉప్పల్ స్టేడియంలో పరుగుల ఉప్పె ఎగిసింది. అభిమానులు ప్రతి బంతి, పరుగునూ ఆస్వాదించారు. హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్ట్ మ్యాచ్ సూపర్ హిట్ అయ్యింది. నువ్వా.. నేనా అంటూ చివరి వరకూ నరాలు తెగే ఉత్కంఠ పోరు కొనసాగిం ది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌట్ అయ్యింది. టీమిండియా స్పిన్నర్లు సొంత గడ్డపై సత్తా చాటారు. ఇక, తొలి రోజు ఆట చివరి సెషన్‌లో చే పట్టిన టీమిండియాకు కెప్టెన్ రోహిత్‌శర్మ, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ జోడీ శుభారంభం అందించారు. మొదటి రోజు ఆట చివరికి టీమిండియా స్కోరు 119-1 నిలిచింది. టీమిండియా అభిమా నులు వెచ్చించిన ప్రతి పైసాకు ఫుల్ వినోదం లభించింది. ఇప్పటి వరకు భాగ్యనగరంలో ఇంగ్లండ్‌తో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఓడిపోలేదు. ఈసారి అదే ఆనవాయితీని టీమ్ ఇండియా కొనసాగించాలని అభిమానులు కోరుతున్నారు.

## దళారులకు కల్పతరువుగా మారిన 'మీసేవా' కేంద్రాలు

**హైదరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త**

ప్రజలకు సత్వర సేవలను అందించాలనే మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన 'మీసేవా' కేంద్రాలు కాస్తా దళారులకు కల్పతరువుగా మారాయి. నగరంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలలో పర్యవేక్షణ, నిఘా లేకపోవడంతో అక్రమాలకు అడ్డాలు మారాయి. ప్రజలకు సత్వర, మెరుగైన ఈ-పౌరసేవలు అందించేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తే అక్రమాలకు అడ్డాలుగా మారాయి. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కంటే అధికంగా వసూలు చేస్తూ అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ఫలితంగా తమకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, మీసేవా కేంద్రాల నిర్వాహకులతో కుమ్మక్కై ఇటువంటి అక్రమాలకు, అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మరోవైపు ప్రజలు సొంతంగా ఇంటినుంచే దరఖాస్తు చేసేందుకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'టి-యాప్' ఫోలియో, మీసేవా 2.0 సిటిజన్ సర్వీసుల ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత విభాగాల అధికారులు అంతగా పరిశీలలించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ దరఖాస్తులు పరిశీలించినా తీవ్ర జాప్యం చేయడంతో ప్రజలు విధిలేని పరిస్థితుల్లో మీసేవా కేంద్రాలను ఆశ్రయించాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడుతోంది. ఫలితంగా ఆయా కేంద్రాల నిర్వాహకులు అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే పని ప్రారంభించే పరిస్థితి కనిపించడం లేదు. పలుచోట్ల నిర్వాహకులు అడిగినంత డబ్బు చెల్లిస్తేనే సంక్షేమ పథకాలు, పౌరసేవలకు దరఖాస్తులను స్వీకరిస్తుండగా, డబ్బులు ఇవ్వకపోతే దరఖాస్తులను వెనక్కిపంపించి వేస్తున్నారు. 2014 తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భవించిన అనంతరం కేంద్రాల నిర్వహణ బాధ్యతలను తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్(టిఎస్‌టిఎస్) పరిధిలోకి వచ్చింది. గతంలో అర్హతలు లేకున్నా నిర్వాహకుల అవతారమెత్తిన దళారులను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. క్షేత్రస్థాయిలో మీసేవా కేంద్రాల పనితీరుపై కనీస పర్యవేక్షణ లేకపోగా సేవల కొనసాగిస్తున్నా చర్యల్లేవు. నిబంధనల ప్రకారం కేంద్రాల్లో ఏ-కేటగిరి సేవలకు రూ.35, బీ కేటగిరికి రూ.45 ఫీజు తీసుకోవాల్సి ఉండగా, అంతకుమించి తీసుకోవడానికి వీలులేవు. ప్రజలు పౌరసేవలను పొందేందుకు వెళ్లిన వెంటనే ముందుగా ఓ ధర చెప్పడం, ఇష్టమైతే దరఖాస్తు చేయండి, లేకుండా లేదు అని కరాఖండిగా చెబుతుండడంతో లబ్దిదారులు విస్మయానికి గురవుతున్నారు. దీంతో చేసేదేమిలేక వారు కేంద్రాల నిర్వాహకులు అడిగినంత చెల్లించడానికి ముందుకు వస్తున్నారు. ఒకవేళ కేంద్రాలపై ఫిర్యాదులు వస్తే సాధారణ హెచ్చరికలు తప్ప కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవనే చెప్పవచ్చు. మరో నూతనంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ కార్యక్రమాలు దరఖాస్తులు చేసుకోవడానికి మీసేవా కేంద్రాలనే ఆశ్రయించాల్సి వచ్చే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నగరంలోని ముషీరాబాద్, అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ సమీపంలో, హిమాయత్‌నగర్‌తో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న మీసేవా కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దళారుల ఆగడాలను అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.




## నేరాలు అదుపు కోసం సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి : ఎమ్మెల్యే గాంధీ

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 25, ప్రభాతవార్త**



సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను పూర్తిస్థాయిలో అదుపు చేయవచ్చని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీలో కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రూ.2 లక్షల 80వేల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయమని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నా రని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై కాలనీ వాసులకు విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వలన కేసుల పరిష్కారం సులువు అవుతుందని, నేరశోధన, నేర నివారణకు ఎంతో తోడ్పడుతున్నాయని, అన్ని కాలనీ వాసులు తప్పనిసరిగా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్ల రామకృష్ణగౌడ్, శర్మ, సంతోష్‌రావు, కాశినాథ్‌యాదవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, నవోదయ కాలనీ ప్రెసిడెంట్ బివి.రమణ, వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సెక్రటరీ సిద్ధార్థ, గణేష్, లక్ష్మణ్, శివశం కర్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్శిటీ ఘటనపై డీజీపీకి మహిళా కమిషన్ లేఖ

### -బాధ్యులైన మహిళా పోలీసులపై చర్యలకు ఆదేశం

**బేగంపేట జనవరి 25, ప్రభాతవార్త**




హైదరాబాద్ రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్శిటీలో విధ్యార్థిని జుట్టు పట్టుకుని కానిస్టేబుళ్లు ఈడ్చుకెళ్లిన ఘటనను రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటాగా స్వీకరించింది. విద్యార్థినిపై మహిళా పోలీసులు చర్య అమానుషమని, రాష్ట్ర మహిళా కమీషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సంఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపి రాష్ట్ర మహిళా కమీషన్ కు నివేదిక సమర్పించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో మహిళలపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించింది.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేయాలి

**సంజీవరెడ్డి నగర్, జనవరి 25, ప్రభాతవార్త :**



సనత్‌నగర్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

వ్యాపారులతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మాజీమంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఇటీవల పలువురు వ్యాపారులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. స్పందించిన ఆయన గురువారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు, వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి అమీర్ పేట డివిజన్‌లోని కనకదుర్గమ్మ దేవాలయం నుండి గురుద్వార్ వరకు కాలినడకన పర్యటించారు. ఈసందర్భంగా వ్యాపారులు పోలీసు అధికారులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు సూచనలు చేశారు. షాపుల ముందు మార్జిన్ ఏర్పాటు చేసి అందులో మాత్రమే ద్విచక్ర వాహనాలను నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర వాహనాలను గురుద్వార్ వద్ద గల నాలాపై ఉన్న స్థలంలో నిలుపుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్ పోలీసు అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తోపుడుబండ్ల నిర్వాహకులు ఇష్టానుసారంగా రోడ్లపైకి వస్తున్న కారణంగా కూడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్రమ పద్ధతిలో వ్యాపారాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన ట్రాఫిక్, పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అమీర్‌పేట మార్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గర్మీత్ సింగ్, అశోక్ పురోహిత్, ఉత్తమ్‌రాజ్ పురోహిత్, గులాబ్ సింగ్‌రాజ్ పురోహిత్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, జనరల్ సెక్రటరీ సంతోష్, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, కర్నాకర్ రెడ్డి, సురేందర్‌సింగ్, గోపిలాల్ చౌహన్, లక్ష్మీ, లలితా తదితరులు పాల్గొన్నారు.




## సచివాలయం సమీపంలో కారు దగ్ధం

### -రోడ్డుపై భారీగా ట్రాఫిక్‌జాం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**



తెలంగాణ సచివాలయం సమీపంలో ప్రధాన రహదారిపై గురువారం రాత్రి కారు దగ్ధమైంది. ఒక్కసారిగా మంటలు రావడంతో కారులో ప్రయాణిస్తున్నవారు వెంటనే కిందకు దిగి, విలువైన వస్తువులను బయటకు తీశా రు. రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో ప్రమాదం జరగడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అర్పివేశారు.

## హిట్ అండ్ రన్ కేసు ..యువతి సహా ఐదుగురు అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**

హిట్‌అండ్ రన్ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు జూబ్లీహిల్స్ ఏసిపి హరిప్రసాద్ తెలిపారు. ఏ1గా కొవ్వూరి రిత్విక్‌రెడ్డి, వైష్ణవి (ఏ2) , పొలుసాని లోకేశ్వర్‌రావు (ఏ3), బుల్లా అభిలాష్ (ఏ4), ఏ5గా అనికేత్‌ను పేర్కొన్నట్లు తెలిపారు. ఈమేరకు గురువారం జూబ్లీహిల్స్ పిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ .."హిట్ అండ్ రన్ కేసులో తారక్ రామ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఏసురాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన తర్వాత పోలీసులు పట్టుకుంటారనే భయంతో రిత్విక్‌రెడ్డి పర్యారయ్యాడు. స్నేహితుడు సురేష్‌రెడ్డి ఇంట్లో కారును దాచిపెట్టారు. రిత్విక్ అమెజాన్‌లో జాబ్ చేస్తున్నాడు. ఆఫీస్ చూపిస్తానని స్నేహితులను తీసుకెళ్లాడు. మద్యం మత్తులో అతడు కారు నడిపినట్లు దర్యాప్తులో తేలింది. అందులో ప్రయా ణించిన వారిని కూడా నిందితులుగా చేర్చాం. రిత్విక్‌రెడ్డిపై సెక్షన్ 304(2) కింద..మిగిలిన వారిపై 338 ఐపిసి 337, 187 ఎంపీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశాం "అని ఏసిపి వివరించారు.

## సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూరుస్తున్న నిందితుల అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**

సైబర్ నేరగాళన్లకు బ్యాంక్ ఖాతాలు సమకూరుస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బేగంపేట్‌కు చెందదిన నిందితుడు వెంకటేష్, మల్కాజ్‌గిరి చెందిన విజయ్ అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సైబర్‌క్రైం పోలీసులు తెలిపారు. గూగుల్ మ్యాప్‌నకు రేటింగ్ పేరుతో టాస్క్‌లు ఇచ్చి అమాయకులను బురిడీ కొట్టిస్తున్న పోలీసులు తెలిపారు. నేరగాళ్లు ముందు లాభాలు చూపి అధికమొత్తంలో పెట్టుబడి పెట్టాక స్పందిచట్లేదని బాధితుల నుంచి కాజేసిన సొమ్మును పలు బ్యాంక్ ఖాతాలకు మళ్లిస్తున్నట్లు పోలీసులు వివరించారు. ఇప్పటివరకు సైబర్ నేరగాళ్లు రూ.3కోట్ల మేర సొమ్ము కాజేసినట్లు పోలీసులు తెలిపారు.

## దేశ ప్రజలందరి శ్రేయస్సుకై యాగాలు చేయటం అభినందనీయం : మంత్రి పొన్నం ప్రభాకర్


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జ్ఞాపికను అందిస్తున్న స్వామి సిద్ధేశ్వరానంద భారతి

**ముషీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ యాగాలు నిర్వహించటం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. లోక కళ్యాణార్ధం ఈనెల 21 నుండి 28 వరకు ఎన్టీఆర్ స్టేడియంలో కుర్తాళం సిద్ధేశ్వర పీఠం ఆధ్వర్యంలో శ్రీసిద్ధేశ్వరానంద భారతీ స్వామి 88వ జన్మదిన సందర్భంగా కోటి ప్రత్యంగిరా మహాయాగం నిర్వహిస్తున్న విషయం తెలిసినదే. ఈ సందర్భంగా గురువారం ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హాజరై స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. మహాయాగంలో భాగంగా లలితా సహస్ర పారాయణం చేశారు. అనంతరం స్వామి సిద్ధేశ్వరానంద భక్తులకు అనుగ్రహణం చేశారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మగ్గంపై వస్త్రాలు నేసే ఘనత పద్మశాలీలకే : ఎమ్మెల్యే తలసాని


నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, జనవరి 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు మగ్గంపై వస్త్రాలు నేసి సమర్పించిన ఘనత పద్మశాలీలకు దక్కిందని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. వివిధ దేవాలయాలకు సమర్పించే వస్త్రాలు, సమర్పించిన చిత్రాలతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తలసాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాజ్, రాజేశ్, సంతోష్, శ్రీనులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఇన్‌ఛార్జిని దీపాదాస్‌ను కలిసిన సర్వే


కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షితో భేటీ అయిన సర్వే సత్య నారాయణ తదితరులు

**కంటోన్మెంట్, జనవరి 25 ప్రభాతవార్త:** కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

### తృతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైన 'దేవుడు' లఘుచిత్రం


కార్యక్రమంలో పాల్గొన్న కె.ధర్మారావు, అఖిల్‌రెడ్డి తదితరులు

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** చిక్కడపల్లి ఫాస్ కేంద్ర కార్యాలయంలో పిన్ టీవీ నిర్వహించిన దశాబ్ద కాలంలో నిర్మించిన 79 లఘుచిత్రాల పోటీలలో సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు నిర్మించిన 'దేవుడు'లఘు చిత్రం తృతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైన విషయం తెలిసిందే. నిర్వాహక సంస్థ అధినేత అఖిల్‌రెడ్డి తృతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైన డాక్టర్ ధర్మారావుకు యూనిట్‌ను ఘనంగా సత్కరించి అభినందించింది. పిన్ టీవీ నిర్వహించిన దశాబ్దకాలంలో నిర్మించి 79 లఘుచిత్రాల పోటీలలో రేలంగి నర్సింహారావు, ఏడుకొండలు దర్శకత్వంలో, భానుశ్రీకళ్యాణచక్రవర్తి ఫిలింస్ పై కె.ధర్మారావు నిర్మించిన 'దేవుడు' లఘు చిత్రం తృతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా డాక్టర్ ధర్మారావుకు అవార్డుతో పాటు, 5వేల నగదు, ధృవీకరణ పత్రాన్ని అందించారు. కాగా రేలంగి నర్సింహారావు పర్యవేక్షణలో, ఏడుకొండలు దర్శకత్వంలో, భానుశ్రీకళ్యాణ్ చక్రవర్తి ఫిలింస్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రగతినగర్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, కార్యనిర్వాహకులు మల్లయ్యచారి, చిత్రం నిర్మాత, నటుడు, కె.ధర్మారావు, దర్శకుడు ఏడుకొండలు, కెమెరామెన్ గౌతమ్, నటులు బిహెచ్ఈఎల్ ప్రసాద్, ఎస్.రాజు, పి.చంద్రశేఖర్, ఫిజియో డాక్టర్ పి.విజయకుమార్, పి.నాగమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుతూ ప్రదర్శన, అవగాహన

**సైఫాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ గురువారం ఆర్‌పిఐకి చెందిన అనేక మంది నాయకులు ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రదర్శన నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పిఐ), వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌పిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.మహేష్‌బాబు, కార్యదర్శి సి.హెచ్.బాలకృష్ణ మాట్లాడుతూ మనదేశానికి, దేశ ప్రజలకు రాజ్యాంగం ఒక వరం లాంటిదని, ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగం మనదని చెప్పారు. కుల, మత, జాతి, భాష వంటి తేడాలు లేకుండా ఒక తాటిపై నడిపిస్తుంది ఈ రాజ్యాంగమని, అలాంటి రాజ్యాంగాన్ని కాపాడకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సనాఉల్లాఖాన్, నర్సింగ్‌రావు, మునికుమార్, వినయ్‌కుమార్, నరేందర్, శ్రీధర్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహం ఎదుట రాజ్యాంగ ప్రతిభమలను ప్రదర్శిస్తున్న ఆర్‌పిఐ నాయకులు

## టెట్‌కు నోటిఫికేషన్ విడుదల చేసి 24 వేల టీచర్‌పోస్టులు భర్తీ చేయాలి

**సైఫాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** టెట్‌కు నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న 24 వేల టీచర్‌పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అనేక మంది నిరుద్యోగ అభ్యర్థులు గురువారం సైఫాబాద్‌లోని పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జెఏసి ఛైర్మన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే టెట్‌కు నోటిఫికేషన్ విడుదల చేసి రిటైర్‌మెంట్ వల్ల ఏర్పడ్డ 24 వేల ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో 13 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని భర్తీ చేస్తామని ప్రకటించారని, కాని 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు తెలిపాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే నాన్‌టీచర్ పోస్టులు కూడా భర్తీ చేయాలని కోరారు. అనంతరం ఆయన రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ దేవసేనకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆమె వీరి సమస్యలపై సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు వేముల వెంకటేష్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లేష్‌పటేల్, నిఖిల్‌పటేల్, జ్యోతి, నిర్మల, అనసూయ తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల విద్య కమిషనర్ దేవసేనకు వినతి పత్రాన్ని అందిస్తున్న నీల వెంకటేష్, వేముల రామకృష్ణ తదితరులు

# లైసెన్సింగ్ బోర్డు సభ్యుడి ఎంపికలో అవకతవకలు

**-నిబంధనలు పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**-తెలంగాణ విద్యుత్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్**


సమావేశంలో మాట్లాడుతున్న కందుకూరి శ్రీనివాస్, నక్కాయాదగిరి, నేమాలబెనర్జీ తదితరులు

**హైదరాబాద్, జనవరి 25,ప్రభాతవార్త:** లైసెన్సింగ్ బోర్డు సభ్యులు నియామకంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని మాజీ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆదేశంతో కనీస అర్హత, అనుభం లేని వ్యక్తినిసభ్యుడిగా నియమించి అర్హులకు తీరని అన్యాయం చేశారని తెలంగాణ 'ఎ'గ్రేడ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కందుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మద్దునూరి వెంకటేష్, "బి"గ్రేడ్ లైసెన్సింగ్ బోర్డు సభ్యులు నేమాల బెనర్జీ, మాజీ సభ్యుడు నక్కా యాదగిరి ఆరోపించారు. ఎన్నికల్లో కనీసం పోటీ చేయని వ్యక్తిని ఏవిధంగా బోర్డు సభ్యుడిగా నియమిస్తారని వారుప్రశ్నించారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఇందుకు సహకరించిన ఉన్నతాధికారులను తక్షణమే తప్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యుత్ కాంట్రాక్టర్లంతా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అధికారుల తప్పిదం, కోర్టు కేసుల కారణంగా కోల్పోయిన తన పదవి కాలాన్ని, మరో రెండేళ్ల పాటు పొడిగించి సభ్యుడికి న్యాయం చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈసమావేశంలో విద్యుత్ కాంట్రాక్టర్లు రాజు మహారాజ్, గోవర్ధన్‌రెడ్డి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

**కోర్టును ఆశ్రయించడంతో ..** సాధారణంగా తెలంగాణ లైసెన్సింగ్ బోర్డు సభ్యుల ఎన్నిక రెండేళ్లకోసారి ప్రత్యక్ష ఎన్నికల ద్వారా పారదర్శకంగా జరుగుతుంది. ఎ,బి, గ్రేడ్ లైసెన్స్‌లు కలిగిన కాంట్రాక్టర్లు సభ్యులుగా పోటీకి అర్హులు 2021-23 కాలానికి ఈలైసెన్సింగ్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించేందుకు అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆమేరకు ఎన్నికలు కూడా నిర్వహించింది. అయితే గత ప్రభుత్వం ఈపారదర్శకమైన ఓటింగ్ విధానానికి మాజీమంత్రి తుంగలో తొక్కారు. రాజకీయ లబ్ధికోసం రాత్రికి రాత్రే జీవోలను మార్చేశారు. ఓటింగ్ ద్వారా ఎన్నికైన అభ్యర్థిని కాకుండా ఏలైసెన్స్ లేని ,కనీసం ఎన్నికల్లో నామినేషన్ కూడావేయని తన అనుచరుడికి ఈపదవి కట్టబెట్టారు. ఈఅంశంపై బిగ్రేడ్ లైసెన్సింగ్ బోర్డు సబ్యుడిగా ఎన్నికైన నేమాల బెనర్జీ హైకోర్టును ఆశ్రయించగా ..ఇటీవల ఆయనకు అనుకూల తీర్పు వచ్చింది. అయితే కోర్టు తీర్పును అమలు చేయడంలో తాత్సారం ప్రదర్శించారు. తీరా బిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే ముందు బెనర్జీని సభ్యుడిగా ఎంపిక చేస్తున్నట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు. మంత్రి చర్యతో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని, తనకు న్యాయంగా దక్కాల్సిన రెండేళ్లపదవి కాస్త నెలరోజులకే పరిమితమైందని,ఇప్పటికే కోల్పోయిన పదికాలాన్ని, మళ్ళీ పొడిగించి, తనకు న్యాయం చేయాలని బెనర్జీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### శేరి సతీష్‌రెడ్డిని కలిసిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 25, ప్రభాతవార్త** కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డిని కెపిహెచ్‌బి కాలనీ బాలాజీ ఎన్‌క్లేవ్‌లో విజయ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శేరి సతీష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్మికుల కష్టసుఖాలు తెలుసుకున్నారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కొన్ని సమస్యలు ఉన్నాయని నిర్మాణ సమయంలో కార్మికులు ప్రాణాలు కోల్పోతే వారిని పట్టించుకునేవారే లేరని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి కార్మికుల సమస్యలు తీర్చాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యలకు పరిష్కారం చూపుతామని శేరి సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కె.రవి, ఉపాధ్యక్షులు యన్ శ్రీను, మరో ఉపాధ్యక్షులు బి.బాలాజీ, సెక్రటరీ కె.పరుశురాం, జాయింట్ సెక్రటరీ కె.ఆదిబాబు, కె.శేఖర్, కోశాధికారి జి.గోపి, ఏ.దుర్గారావు, కె.వెంకటేశ్వరరావు, జి.అనిల్, వై.మోహన్, యస్.వెంకటేశ్వర్లు, పి.కుమార్, బి.శంకర్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ బూత్ లెవల్ మీటింగ్‌కు వెళ్లిన మోహన్

**అడ్డగుట్ట,జనవరి 25 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ గురువారం ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బూత్ లెవల్ కన్వీనర్ శిక్షణ శిబిరానికి టీపీసీసీ ఓబిసి ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్‌ల ఆధ్వర్యంలో లాలాగూడ నుంచి తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.సుందర్‌రాజన్, రజాక్,రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎరుకల జాతికి రాష్ట్రంలో ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**సైఫాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు చేవేళ్ళలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించిన విధంగా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని తెలంగాణ ఎరుకుల (గిరిజన) హక్కుల ఐక్య పోరాట సాధన సమితి (కుర్రు) రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయికుమార్, ఉపాధ్యక్షుడు సాయిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చేవేళ్ళ డిక్లరేషన్‌లో ఎరుకల గిరిజన అభివృద్ధి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. గత 22 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ ఎరుకల జాతిని వాడుకుని ఏలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. ఎరుకుల జాతి అభివృద్ధి కోసం ప్రతి సొసైటికి 30 లక్షల రూపాయలు విడుదల చేయాలని, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో న్యాయం చేయాలని, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ చేపట్టాలని వారు కోరారు. ఈ మేరకు తమ డిమాండ్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించామన్నారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**-లేకపోతే 15న ఒక రోజుల ఆటో బంద్**

**సైఫాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన ఉచిత బస్ ప్రయాణం వల్ల రాష్ట్రంలోని లక్షలాది మంది ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతిందని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జెఏసి రాష్ట్ర కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆనేక మంది డ్రైవర్లు అప్పులపాలైనారని, కొంత మంది డ్రైవర్లు ఆత్మహత్యలు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ల ఉపాధిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని తక్షణమే అదుకోవాలని గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఆటో మీటర్ చార్జీలను పొరుగు రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా సమానంగా పెంచాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, ఎపిలో ఆటో డ్రైవర్లకు ఇస్తున్న మాదిరిగా డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు 'ఆటో బంద్' చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జెఏసి నాయకులు లక్ష్మీనర్సయ్య, షేక్ అహ్మద్ మాము, అజీముద్దీన్, మహ్మద్ దస్తగిరి పాల్గొన్నారు.

**SUMMONS FOR APPEARANCE OF DEFENDANTS**
**IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE, M.M. DISTRICT AT : MALKAJGIRI**
**O.S. No. 201 Of 2022**
Between:
**G. Mallesh ...Plaintiff**
And
**V. Damodhar Reddy and others ...Defendants**
To,
D.2) **M.R. Jagadeshwar** S/o Late M.J. Rama Swamy, Aged 68 years, Occ: Ret Employee, R/o H.No.-2-246/1, New Bhoiguda, Secunderabad.
D.3) **M. Neel Kumar** S/o M. Laxmaiah, Aged 58 years, Occ: Employee, R/o H.No. 12-11-282/A, Warasiguda, Secunderabad.
D.4) **Y. Sanjeevamma** W/o Y. Murali Manohar Rao, Aged 68 years, Occ: Housewife, R/o H.No. 2-2-1105/5/A, Nallakunta, Thilaknagar, Hyderabad.
D.5) **Smt. A. Nagalaxmi** W/o A. Jagath, Aged 46 years, Occ: Employer, R/o Flat No. G-4, Yoga Apts, Golláguda Subashnagar, Trimulgheery, Secunderabad.
Please take notice that the above case is filed Suit for declaration of title and recovery of possession the petition schedule property against defendants and the same is posted for your appearance on **30.01.2024 at 10.30 A.M.** failing which the matter will be decided on the material available.
(By the Order of Hon'ble Court)
**Sd/- M. Prabhakar Reddy**
**Advocate**
Plot No.23/C, Ravi Co-op. Colony, Trimulgherry, Secunderabad-15

**IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB NAGAR**
**O S. 779 OF 2017**
BETWEEN:
**Vislavath Prem Kumar & Another ...Plaintiffs**
AND
**Vislavath Maheshwar & Others ...Defendants**
To
**Sri Gurramkonda Ravinder Reddy,** S/o. Jagannadh Reddy Aged about: 43 yrs, Occ: Business R/o. H.No.: 18-4-111/17, 2nd cross, Railway Colony, Tirupathi, Chittoor District, AP State.
**COURT NOTICE**
Take notice that the above suit is filed by the Plaintiffs for Partition and Separate possession and declaration to declare the Registered Sale Deeds bearing Doc. No: 7226/2021 & 7227/2021, both dated: 16-11-2011 are sham, null and void against the defendants No.1 to 4 herein, inspite of the efforts put forth by the plaintiffs could not able to serve service of summons on you who is defendant No. 4 in the above case as such the Hon'ble court has ordered summons through publication in the Vaartha daily in its order Dt: 23-01-2024 and the matter stands posted to **09-02-2024** for your appearance either in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court the matter will be decided ex-parte.
//BY THE ORDER OF THE COURT//
**Sd/- A. JAGAN MOHAN REDDY**
**ADVOCATE**
10-4-99/32, Althaf Nagar, Bairamalgdua, Hyd-79
**Cell: 7386005205, 9010121825**
**E-mail: jaganarrabyru@gmail.com**

**PUBLIC NOTICE**
That my client M/s. Alekya Ventures Represented by its Partners **Mr. K. Srinivas Reddy** S/o Mr. K.Venkatram Reddy & Mr. Kotapati Venkateshwarlu S/o. Mr. Kotaiah, Having its office R/o. H.No.8-8-37/4, Green Park Colony, Road No. 4, Karmanghat, Saroor nagar, Rangareddy District, Hyderabad-500035, Telangana has lost Original Sale Deed bearing Nos. 5578/2006 dated 11.05.2006, 12875/2006 dated 14.11.2006, 4948/2011 dated 13.06.2011 registered before SRO, Kalwakurthy in respect ofland in survey No. 475 extent (Ac. 3-20 Gts), land in survey No. 475 extent (Ac. 3-20 Gts), land in survey No. 473, admeasuring Ac. 0-27 Gtssituated at Kadtal Revenue Village, Under Maisigandi Grampanchayat, Amangal Mandal, Ranga Reddy District (Erstwhile Mahaboob nagar District). If anybody found that document may misuse it therefore, the general Public are hereby informed not to deal with the said property with any person. In spite of this notice if anybody enters any transaction my Clients are not responsible for the same.
**MACHERLA SANTHOSH**
**ADVOCATE**
#3-4-759, GROUND FLOOR, ADJ. TO RUSHIL'S PHARMACY, OPP TO HP PETROL, BARKAT PURA HYDERABAD-500027
**CELL: 8143621720**

### పేదలు నివసించే ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**యూసుఫ్‌గూడ, జనవరి 25, ప్రభాతవార్త :** పేదలు అత్యధికంగా నివసించే ప్రాంతాలలో ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని ఏజిఐ గ్లాస్ ఫ్యాక్టరీ నాయుడు అన్నారు. స్నేహపురికాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏజిఐ గ్లాస్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు.కార్యక్రమంలో ఏజిఐ గ్లాస్ ఫ్యాక్టరీ ఏజిఎమ్ ఏ.బి శ్రీనువాస్, నాగమల్లేష్, వినోద్‌యాదవ్ పాల్గొన్నారు.

### విభిన్న ప్రక్రియల్లో నిష్ణాతులకు పరిషత్తు ధర్మనిధి సాహిత్య పురస్కారాలు

**నాంపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :** తెలుగు సాహిత్యంలోని విభిన్న ప్రక్రియల్లో విశేషకృషి చేసిన 8మంది నిష్ణాతులకు తెలంగాణ సారస్వత పరిషత్తు ధర్మనిధి సాహిత్య పురస్కారాలను ప్రకటించింది. బూర్గుల రంగనాథరావు పురస్కారం కోటం చంద్రశేఖర్‌కు, డా. అంజిరెడ్డి పురస్కారం చంద్రశేఖర్ ఆజాద్‌కు, డా. తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారం ఎం.నారాయణశర్మకు, తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారం సమ్మెట ఉమాదేవికి, ఆచార్య మడుపు కులశేఖరరావు పురస్కారం దాస్యం సేనాధిపతికి, డా. బి.ఎస్.శాస్త్రి పురస్కారం రామోజు హరగోపాల్‌కు, నారపరాజు రాఘవసీత పురస్కారం డా. ఎన్.అనంతలక్ష్మికి, డా. బెజవాడ గోపాల్‌రెడ్డి పురస్కారం డా. బెల్లి యాదయ్య ఎంపికయ్యారని పరిషత్తు అధ్యక్ష ప్రధాన కార్యర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా. జుర్రు చెన్నయ్యలు తెలిపారు. ఈ నెల 30 మంగళవారం రాత్రి 6గంటలకు బొగ్గులకుంటలోని పరిషత్తులో డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో వారికి ఈ పురస్కారాలు అందజేయనున్నట్లుల, పురస్కారంతోపాటు 5వేల నగదు, జ్ఞాపిక, శాలువతో ఎంపికైన పురస్కారాల గ్రహీతలను ఘనంగా సత్కరిస్తామని వారు వివరించారు.

## ఉచిత వైద్య శిబిరం

**యూసుఫ్‌గూడ, జనవరి 25, ప్రభాతవార్త :** పేదలకి మెరుగైన వైద్య సేవలు అందించిన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ నీలిమా శ్రీనివాస్ అన్నారు. గురువారం కబీర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగినా ఉచిత డయాబెటిస్ వైద్య శిభిరంలో పాల్గొన్నారు.పాండురంగ నగర్‌కు చెందిన నీలిమ ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత శిభిరం నిర్వహించి వైద్య పరిక్షలు నిర్వహించారు. ప్రతి నెల చివరి వారంలో నిర్వహిస్తున్న డాక్టర్ నవీన్ చంద్ర రెడ్డి, డాక్టర్ శ్రీతేజలు నిర్వహించారు.

## దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**-దళిత క్రిస్టియన్ దండోరా డిమాండ్**

**సైఫాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** దళిత క్రైస్తవులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో మోసం, దగా చేసిందని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన న్యాయం చేయాలని దళిత క్రిస్టియన్ దండోరా డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, రాష్ట్ర కన్వీనర్ కాశీ సతీష్‌కుమార్‌మాదిగ తదితరులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత క్రైస్తవులకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ తదితర రంగాలలో మోసం చేసిందని ఆరోపించారు. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, రాజ్యాంగాన్ని రచించిన దళితుడేనని, కాని ఆ రాజ్యంగం దళితులకు అమలు జరగడం లేదని, మత స్వేచ్ఛా కూడా దళితులకు అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ వర్గీకరణ పేరుతో మాదిగలను మూడు దశాబ్దాలుగా మోసం చేస్తూ వస్తున్నారని ఆరోపించారు. వర్గీకరణ ఎట్టి పరిస్థితుల్లో ఆర్టికల్ 341 ప్రకారం సాధ్యం కాదని, ఆర్టికల్ 371 డి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. లోక్‌సభ, రాజ్యసభలో బిజెపికి మూడింట రెండు వంతుల మేజారిటి కాని బిజెపికి లేదన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాని నరేంద్రమోదీ వర్గీకరణ కోసం ఒక కమిటీ వేశారని, ఒక్క బిఎస్‌పి తప్ప అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేశాయని ఆరోపించారు. తమ దండోరా నేతృత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 7 స్థానాలకు పోటిచేస్తామని వారు తెలిపారు.

## చిక్కడపల్లి పిఎస్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు


వివరాలు వెల్లడిస్తున్న చిక్కడపల్లి సిఐ సీతయ్య

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** ట్రైనీ ఐపీఎస్ అధికారులు గురువారం చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.సీతయ్య వారికి స్వాగతం పలికి స్టేషన్‌లో ఉన్న ఏర్పాట్లను వివరించారు. శిక్షణలో ఉన్న ఐపీఎస్ అధికారులు రిషభ్ శుక్లా, ఉత్తమ్‌లు సందర్శించిన వారిలో ఉన్నారు. పోలీసుస్టేషన్‌లలో మౌలిక వసతుల కల్పన, ఎస్‌హెచ్ఓ గది, హెల్ప్‌డెస్క్, బ్యారక్‌లు, సబ్ ఇన్‌స్పెక్టర్‌లకు చెందిన ఛాంబర్‌లు, రైటర్ గది ఇతర సదుపాయాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌లు నాగరాజు, కె.శశిపాల్‌రెడ్డి, పి.అభిలాష్, ఎం.కోటేశ్వరరావు, మౌనిక పాల్గొన్నారు.

## లలిత సంగీత విద్మన్మణి పాలగుమ్మి విశ్వనాథం

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** లలిత సంగీత విద్మన్మణి, స్వర్గీయ పాలగుమ్మి విశ్వనాథం స్మారకోపన్యాసం మోహన్ మెలోడీ(యూట్యూబ్ ఛానల్) ఆధ్వర్యంలో 29న నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, ప్రము లలిత సంగీత దర్శకులు కలగ కృష్ణమోహన్ వివరించారు. ఆ రోజు నగరంలోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో రజనీ (బాలాంత్రపు రజనీకాంతరావు లలిత గేయరచనలు, ఒక అవలోకనమ్, సోదాహరణ ప్రసంగం) ఉంటుందని, కార్యక్రమంలో బాలాంత్రపు ప్రసూన, విశిష్ట అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త, ప్రసారభారతి ఆర్కైవ్స్ సౌత్, విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ ప్రయాగ రామకృష్ణ తదితరులు పాల్గొంటారు. ఇదే కార్యక్రమంలో బాలాంత్రపు వెంకోబ్, మృదురవళి, అభినవ్ రిషి, వి.స్కంద తదితరులు గానం చేస్తారు.

### 28న జాతీయ ప్రతిభా పోటీలకు సెలక్షన్స్-2024

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** స్ఫూర్తి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభా పోటీలకు సెలక్షన్స్-2024ను నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, డైరెక్టర్, టీవీ కోరియోగ్రాఫర్ ఇ.సూర్యతేజ సుబ్రాంత్ మాస్టర్ వివరించారు. సంగీతం, నృత్యం, ఏకపాత్రాభినయం, యోగా తదితర సాంస్కృతికరంగ కళాకారులలో నిగూడంగా దాగి ఉన్న ప్రతిభ ను పోటీల ద్వారా వెలికి తీసి విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్లు ఇచ్చి ప్రోత్సహించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఇతర వివరాలకు 96523 47207 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చన్నారు. 28న బాగ్‌లింగం పల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జాతీయ స్థాయి ప్రతభా పోటీలకు సెలక్షన్స్ జరుగుతాయని వివరించారు.

### డాక్టర్ రాధా కుసుమ ఆధ్వర్యంలో 'కవిసమ్మేళనం'



ప్రసంగిస్తున్న రావుల గిరిధర్

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో కలం స్నేహం సంగీత, సాహిత్య, సామాజిక సేవా సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాధా కుసుమ ఆధ్వర్యంలో 'కవిసమ్మేళనం' కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి జోన్ డీసీపీ రావుల గిరిధర్ హాజరై ప్రసంగించారు. అద్భుతంగా వ్యక్తీకరించే తత్వం ఒక్క తెలుగుభాషకే ఉందని, తెలుగుభాషను కాపాడుకోవడంతో పాటు ధర్మాన్ని వ్యాప్తి చేయడం ఇతరులను గౌరవించడం వంటి అంశాలపై దృష్టిని సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాప అధ్యక్షుడు గోపాల్ ఆచార్య, గౌరవ అధ్యక్షురాలు అరుణకుమారి, కోశాధికారి సిహెచ్.హరిప్రియ, కలం స్నేహం అడ్మిన్‌లు గీతాశ్రీ స్వర్గం, చిత్ర స్నేహం అడ్మిన్‌లు సావిత్రి దేశాయి, సుధా మండవ, గౌతమి, కథా స్నేహం అడ్మిన్ రాధిక కానుగు,నాట్య స్నేహం అడ్మిన్ సరళ కొండన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం, జనవరి 25 ప్రభాతవార్త:** మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్‌లోని మహిళా సమాఖ్య సంఘాల సమావేశంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘం సభ్యులు తాము తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లిస్తే సంఘాలు మరింత అభివృద్ధి చెందుతాయని దీంతో తమ జీవనోపాధి చక్కదిద్దుకవచ్చని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ముకుంద్, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యక్షురాలు ఊర్మిళ, ప్రధాన కార్యదర్శి ముంతాజ్, సీవోతో పాటు మహిళా సమాఖ్య సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జెఎన్‌టియూసిలో 3డి ప్రింటింగ్ ప్రయోగశాల ప్రారంభం

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 25, ప్రభాతవార్త** జెఎన్‌టియు యూనివర్సిటీలో గురువారం మూనివర్సిటీ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయంతో జె హబ్ భవనంలో గల డిఐఎస్ డైరెక్టరేట్ ఆఫ్ ఎంటర్‌ప్యూనర్‌షిప్ ఇనోవేషన్ స్టాటరప్ సెంటర్‌లో 3డి ప్రింటింగ్ మిషన్ ప్రయోగశాలను వైస్ ఛాన్సలర్ కట్ట నర్సింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మిషన్ వల్ల కాలేజీలో చదువుకునే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. టీచింగ్ ఫ్యాకలిటీకి కూడా మిషన్ వల్ల అనేక ప్రయోజనం ఉందన్నారు. నేను విదేశాల్లో పర్యటన చేస్తున్న సందర్భంలో అక్కడ అనేక మంది పూర్వ విద్యార్థులను కలవడం జరిగిందని, ఆ సందర్భంగా డాక్టర్ ఫణిరాజ్ కముఆర్ కాటూరు, హరిత ఫౌండేషన్ చైర్మన్‌ని కలవడం జరిగిందన్నారు. ఆరోజు మాటల మధ్యలో యూనివర్సిటీకి కాలేజీకి అవసరం అయిన 3డి ప్రింట్ మిషన్ గురించి వారికి తెలియజేయడం జరిగిందన్నారు. ఫణి కూడా మరో ఆలోచన లేకుండా నేను తప్పకుండా 3డి మిషన్ మా సంస్థ ద్వారా యూనివర్సిటీకి ఇస్తానని గుర్తు చేశారు. సంపద అందరికి వస్తుంది కానీ అట్టి సంపద పదిమందికి ఉపయోగపడేలా వినియోగం చేయడం వల్ల ఆ సంస్థకు ఆ వ్యక్తికి గొప్ప పేరు వస్తుందన్నారు.


3డి ప్రింటింగ్ ప్రయోగశాలను ప్రారంభించిన కట్టా నర్సింహారెడ్డి

## యువత స్వయం ఉపాధితో రాణించాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



స్వయం ఉపాధితో ఏర్పాటు చేసుకున్న కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, జనవరి 25 ప్రభాతవార్త :** యువత స్వయం ఉపాధితో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్ శ్రీనగర్‌కాలనీలో నిరంజన్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న నూతన రైటర్ కార్యాలయాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జీవనోపాధి కోసం యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తన వంతు చేయూత అందిస్తానన్నారు. ప్రజలకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్, జెట్ట కిషోర్, కొండ్ర హనుమంతు, ప్రదీప్‌రెడ్డి, సుక్క కిరణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు షెడ్ ఏర్పాటు : చిలుక



స్వాములతో షెడ్డు వద్ద చిలుక ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** శివ మాలధారణ స్వాములకు సన్నిధానం షెడ్ నిర్మించడం వల్ల స్వాములకు ఇబ్బందులు తొలగిపోయాయని యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ లోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో శివశక్తి సేవ సమితి వారి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా శివ స్వాములు మాలధారణ ధరించి ఎల్బీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఉంటున్నారు. అయితే వారికి ఉండటానికి అనువైన సన్నిధానం లేదనే విషయం తెలుసుకున్న చిలుక ఉపేందర్‌రెడ్డి శివ స్వాములకు సన్నిధానానికి షెడ్డు నిర్మాణం, ఫ్లోరింగ్ కూడా సిద్ధంచేసి వారికి పూజలు చేసుకొని, ఉండడానికి అనుకూలంగా చేయించారు. ఈ సందర్భంగా రేపు మాలధారణ కోసం శ్రీ శ్రీశైల భ్రమరాంబిక క్షేత్రానికి వెళ్ళే ముందు శివశక్తి సేవ సమితి నిత్య అన్నదాన సేవ సమితి అధ్యక్షుడు గురుస్వామి కాటం రాజు వారి బృందం సభ్యులు కలిసి చిలుక ఉపేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్‌కుమార్, వెంకటేష్, జగదీశ్, బాలకృష్ణ, కుమారస్వామి, మల్లేష్, సంజయ్, సైదులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్ మాతృదేవోభవలో సేవా కార్యక్రమం



అభాగ్యులకు అన్నదానం చేస్తున్న భాగ్యనగర్ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** అనాధలకు, అభాగ్యులకు సేవలందిస్తున్న నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాధాశ్రమంలో గురువారం భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తన తల్లిదండ్రులు స్వర్గీయ మర్రి ముత్యంరెడ్డి, స్వర్గీయ మర్రి పెంటమ్మల జ్ఞాపకార్థం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమంలోని దాదాపు 123 మంది అనాధలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్‌రెడ్డి, చైర్మన్ నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులు సంతోష, లావణ్య, సుకన్య, సౌజన్య, అర్చన, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం

**తుర్కయంజాల్, జనవరి 25 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఓటు మీ భద్రత, ఓటు మీ హక్కు మీ హక్కు ఓటు అవినీతి పై వేటు అభివృద్ధికి ఓటు చూపుడువేలుతో తలరాతను మార్చగలిగే శక్తి ఒక ఓటుకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. అనంతరం మున్సిపాలిటీ అధికారులు సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఓటు లేని వారందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.

## క్రీడలతో చక్కటి ఆరోగ్యం : ప్రభాకర్‌రెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, జనవరి 25 ప్రభాతవార్త :** దిల్‌సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్రెడ్డి శ్రీనివాసరావు, అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన 19వ ఇన్విటేషనల్ రిపబ్లిక్ డే షటిల్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాడ్మింటన్ జాతీయ చీఫ్ కోచ్ డాక్టర్ పుల్లెల గోపీచంద్, ఎండిబిఎ కార్యదర్శి పిసిఎస్ రావు, మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు హాజరయ్యారు. అండర్ 19 డబుల్స్ విభాగంలో భవదీర్, జనిత్ మొదటి స్థానం, జయంత్, రాహుల్ ద్వితీయ స్థానం,ఆశోక్, శివ తృతీయ స్థానం సాధించారు. 35 సంవత్సరాల విభాగంలో అమర్, అశోక్‌లు మొదటి స్థానం, ఆశోక్, గణేష్‌లు రెండవ స్థానం, ఖుద్దూస్, మనోజ్ తృతీయ స్థానం సాధించారు. 50 సంవత్సరాల విభాగం లో భార్గవ్, సంతోష్ మొదటి స్థానం, డాక్టర్ కృష్ణమోహన్, ఎం.దివాకర్‌లు ద్వితీయ స్థానం, ఆనంద్‌బాబు, వాసుదేవ్‌లు తృతీయ స్థానం సాధించారు. ఇంటర్నల్ టోర్నమెంట్‌లో బి.చారి, ఎ.రెడ్డిలు మొదటి బహుమతి, హర్షవర్ధన్, వెంకట్‌రెడ్డిలు ద్వితీయ బహుమతి, శ్రీరాం, మోహన్‌లు తృతీయ బహుమతి సాధించారు. అదేవిధంగా రాజగోపాల్‌రావు బెస్ట్ ప్లేయర్స్ అవార్డు, 50 సంవత్సరాల విభాగంలో మహ్మద్‌అలీ, 35 సంవత్సరాల విభాగంలో మనోజ్‌ఖన్నా, 19 సంవత్సరాల విభాగంలో అశోక్‌లు అవార్డులను కైవసం చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంశీధర్, వివిఎన్ బాబు, కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీపై పోలీసుల దాడి హేయమైన చర్య



ఝాన్సీని పరామర్శిస్తున్న శిల్పారెడ్డి, రాధాధీరజ్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ పై పోలీసులు వ్యవహరించిన తీరు సరైంది కాదని కారకులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం నిరసన చేస్తున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, ఇతర నాయకులపై పోలీసులు దాడి చేయడాన్ని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీసుల దాడిలో గాయపడి కొత్తపేటలోని ఓజోన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చింతకాయల ఝాన్సీని గురువారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఝాన్సీపై పోలీసులు చేసిన దాడి హేయమైన చర్య అని, ఓ మహిళ పట్ల వారి ప్రవర్తన సహేతుకంగా లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థుల స్థలంలో హైకోర్టు ఏర్పాటును వ్యతిరేకించడం విద్యార్థి సంఘాలు, నాయకుల బాధ్యత అని అన్నారు. శాంతియుత పద్ధతిలో ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మానవహక్కుల సంఘంను కోరుతున్నామని వారు అన్నారు. ప్రస్తుతం ఝాన్సీ ఆరోగ్యం నిలకడగా ఉందని, మరికొన్ని వైద్య పరీక్షలు చేసి చికిత్స ఇవ్వనున్నట్లు వైద్యులు తెలిపారని అన్నారు.

## కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్‌కు తరలిన మహేశ్వరం హస్తం నేతలు



కాంగ్రెస్ బూత్ లీడర్స్ సమావేశానికి వెళ్ళిన కందాడి శ్రీరాంరెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** నగరంలోని ఎల్‌బి స్టేడియంలో టిపిసిసి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన కాంగ్రెస్ బూత్ లీడర్స్ రాష్ట్ర స్థాయి కన్వెన్షన్‌కు మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని క్షేత్ర స్థాయిలో బూత్ లెవల్ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశనం చేసే ఉద్దేశ్యంతో నిర్వహించిన ఈ కీలక సమావేశానికి నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు వివిధ ప్రాంతాలనుండి పలువురు తరలివెళ్ళారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరై బూత్‌లెవల్ కార్యకర్తలకు దిశానిర్దేశనం చేశారు.

## భూగర్భ డ్రైనేజీ పనుల పర్యవేక్షణ : లచ్చిరెడ్డి



యుజిడి పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, జనవరి 25 ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డినగర్ డివిజన్ గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్య త్వరలోనే పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గుప్తా, జాయింట్ సెక్రటరీ మధు, రమేష్ , కార్యవర్గ సభ్యులు మనోహర్, బిక్షమయ్య, కాలనీ సభ్యులు లక్ష్మీపతి, శేఖర్, అంజిరెడ్డి, యాదిరెడ్డి, బాలకృష్ణ, పద్మ, వాణి, రుక్మిణి, కృష్ణకుమారి, కుమారి మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం



కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**సైదాబాద్, జనవరి 25 ప్రభాతవార్త :** ఐఎస్ సదన్ డివిజన్ ప్రెస్ కాలనీలో రూ.54 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రహమత్,, కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, విజయ్ కుమార్, జితేందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనంతో రాంగ్‌రూట్‌లో వచ్చి మరొక వాహనాన్ని ఢీకొట్టడంతో నలుగురికి గాయాలు

**మలక్‌పేట, జనవరి 25 ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనంతో ఇద్దరు యువకులు రాంగ్‌రూట్‌లో వచ్చి మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ నవీన్ కథనం ప్రకారం కరీంనగర్‌కు చెందిన అభినయ్ (32) నాగోల్‌లో నివసిస్తున్న బంధువు కోటేశ్వరరావు ఇంటికి వచ్చారు. తన స్నేహితులు సంతోష్‌రెడ్డి నాగోల్‌లోనే నివసిస్తుండడంతో అతడిని కలవడానికి వెళ్లాడు. ఇద్దరు కలిసి బుధవారం అర్ధరాత్రి సమయంలో బిర్యాని తినడానికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. మూసారాంబాగ్ చౌరస్తాగుండా వెళుతుండగా ఎదురుగా రాంగ్‌రూట్‌లో మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న మైనర్ విద్యార్థులు అబ్దుల్ రెహమాన్ (15) ముజామిల్ (15)లు ఒక్కసారిగా సంతోష్‌రెడ్డి, అభినయ్‌లు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం పోలీసులు రెండు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ మంత్రి షబ్బీర్‌అలీతో నేతల బేటి



మాజీ మంత్రి షబ్బీర్‌అలీని సత్కరిస్తున్న ఉప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ నేతలు

**ఉప్పల్, జనవరి 25 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మాజీ మంత్రి షబ్బీర్‌అలీని గురువారం పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు షేక్ మదర్‌వలీ, బజారు మురళీ, బూర్గుల రమేష్‌గౌడ్ తదితరలు బేటి అయి పలు అంశాలు చర్చించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సంక్షేమానికి షబ్బీర్‌అలీ తమ వంతు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి తమ వంతు చేయూత అందిస్తామని షబ్బీర్‌అలీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి కమిషనర్‌తో చేతన బేటి



కమిషనర్ రోనాల్డ్‌రాస్‌తో బేటి అయిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు

**ఉప్పల్, జనవరి 25 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు చేపట్టాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన ఆధ్వర్యంలో పలువుర. బిజెపి పార్టీ నేతలు గురువారం గ్రేటర్ కార్పొరేషన్ కమిషనర్ రోనాల్డ్‌రాస్‌తో బేటిఅయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎన్‌డిపి పనులు పూర్తి చేయాలని, కొత్తగా ప్రారంభించిన పనులు పూర్తి చేయాలని కోరారు. కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేయడంలేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను అధికారులు పట్టించుకోవడం లేదని, పెద్ద చెరువు డ్రైనేజీ నీరు చుట్టు పక్కల కాలనీలకు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్‌రాజ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సాయిరాంనగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ చింతల

**ఎల్.బి.నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** అధికారులతో సమీక్షించి సాయిరాం నగర్ కాలనీలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేంద్రనాథ్ యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ లోని సాయిరాంనగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో ఉన్న సిసి రోడ్డు, డ్రైనేజీ సమస్యల గురించి తెలిపారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ తక్షణమే అధికారులతో ఆయా సమస్యలపై మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు నరేందర్‌రెడ్డికి సత్కారం



ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న మేకల శివారెడ్డి

**ఉప్పల్, జనవరి 22 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిని నియమితులైన వేం నరేందర్‌రెడ్డిని గురువారం మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి ఆధ్వర్యంలో పలువురు పార్టీనేతలతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు షేక్ మదర్‌వలీ, బజారు మురళీ, బూర్గుల రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల వద్ద కాషాయ జెండాలు తొలగింపుపై కార్పొరేటర్ ఆగ్రహం

**ఎల్.బి.నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** దేవాలయాలవద్ద ఏర్పాటు చేసిన కాషాయ తోరణాలను తీయడం పట్ల జిహెచ్‌ఎంసి అధికారులపై గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. వివేకానందనగర్ కాలనీలో జిహెచ్‌ఎంసి సిబ్బంది దేవాలయాల వద్ద ఉన్న కాషాయం తోరణాలను తొలిగిస్తుండగా కార్పొరేటర్ అడ్డుకున్నారు. సంక్రాతి పండుగ, ఇతర రాజకీయ నాయకుల ప్లాస్టిక్ బ్యానర్లు తొలగించకుండా కేవలం దేవాలయాల వద్ద ఉన్న కాషాయం తోరణాలను తీయడం ఏంటని ప్రశ్నించారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా జిహెచ్‌ఎంసి సిబ్బంది వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వివరిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ ఆలయాల వద్ద ఉన్న కాషాయం తోరణాలను తొలగించడం ఆపాలని అధికారులకు కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మీనగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ ఎన్నికైన లక్ష్మీనగర్ కాలనీ కార్యవర్గం

**తుర్కయంజాల్, జనవరి 25 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ లక్ష్మీనగర్ కాలనీ నూతన కమిటీని, కాలనీ పెద్దలు మాజీ ఎంపీటీసీ మోహన్‌నాయక్, డా.రాగ్యానాయక్, మాజీ వార్డు సభ్యులు రాజు నాయక్‌ల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేశ్యనాయక్, గౌరవాధ్యక్షులుగా శంకర్‌నాయక్, ప్రధానకార్యదర్శిగా లచ్చునాయక్, ఉపాధ్యక్షులుగా శ్రీరాములు, హన్య, లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనునాయక్, దేసు, బాలు, కోశాధికారిగా భూరో, కార్యదర్శులుగా వెంకట్రాం, ఘోలా, టైలర్ శ్రీను, పాండు, అల్లం శ్రీను, భీముడు, సంయుక్త కార్యదర్శులు రవి, శ్రీను, సామెల్, రామ్‌లాల్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవినాయక్, శంకర్‌నాయక్, దేవా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి నిరు పేదలకు వరమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ సాయినగర్‌కు చెందిన లక్ష్మినాగరాజు రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్రగాయం కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరారు. ఆర్థిక పరి స్థితి బాగా లేకపోవడంతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరి అయినా ఎల్‌ఓసి రూ.1.50 లక్షల చెక్కును గురువారం తండ్రి కోటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి దోహద పడుతుందన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా ఉంటుందన్నారు. ఎల్‌బినగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికోసం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భారస అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ సంస్థ ఆధ్వర్యంలో కర సన్మానం



శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న సనాతన ధర్మ సంస్థ ప్రతినిధులు

**సరూర్‌నగర్,జనవరి 25 ప్రభాతవార్త:** అయోధ్యకరసేవలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డిని పాతబస్తీ అలియాబాద్ లో సనాతన ధర్మ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. శంకర్‌రెడ్డి 1990లో అయోధ్యలో జరిగిన కరసేవ ఉద్యమానికి వెళ్ళి అక్కడ అరెస్టు అయ్యి మహోబా జైలులో 13 రోజులు గడిపారు. ఆ తర్వాత 1992లో రెండవ సారి జరిగిన కరసేవలో పాల్గొని అక్కడ ఆలయ నిర్మాణానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుమడు ప్రకాశ్ అంబేద్కర్‌తో కలిసి ఇటుక పెట్టాడు. అయితే అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవ జరిగిన నేపథ్యంలో హైదరాబాద్ ఓల్డ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సనాతన ధర్మ సంస్థకు చెందిన నరేష్‌యాదవ్, రాంరెడ్డి, రఘునందన్, ప్రకాశ్ తదితరులు శంకర్‌రెడ్డిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## కర్మన్‌ఘాట్ ఆలయంలో హుండీల లెక్కింపు

**సైదాబాద్, జనవరి 25 ప్రభాతవార్త :** కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయం హుండీలను గురువారం లెక్కించారు హుండీల ద్వారా రూ. 40,71,412లు, 229 అమెరికన్‌డాలర్లు, 5 కెనడా డాలర్లు, 50 ఆస్ట్రేలియా డాలర్లు దేవాలయానికి సమకూరాయి. దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాస్ శర్మ, రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ టి. శేఖర్ ల పర్యవేక్షణలో దేవాలయ పాలక మండల చైర్మన్ నల్ల రఘుమారెడ్డి సమక్షంలో హుండీలను లెక్కించారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మేక సురేందర్‌రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, చాతిరి మధు సాగర్, గూడూరు మధుసూదన్ రెడ్డి, చీర తిరుమలేష్, గోగిరెడ్డి అంజిరెడ్డి, చేగోని సురేష్ గౌడ్, మేకల యాదగిరి, బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్, బిళ్ళ కంటి కిరణ్ కుమార్, శైలజలతోపాటు దేవాలయ అర్చకులు, సిబ్బంది, యూనియన్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని మరో సారి ఆశీర్వదించాలి : రాంచందర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు తధితరులు

**తార్నాక, జనవరి 25 ప్రభాతవార్త:** రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో యువ ఓటర్లు బీజేపీని మరోసారి ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాచందర్‌రావు పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో భాగంగా తార్నాకలోని నారాయణ జూనియర్ కళాశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నమో నవ్ మత్ దాత యువ ఓటర్ల సమ్మెళనం కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, యువమోర్చ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోది ప్రసంగించిన విజన్‌ను వర్చువల్‌గా తిలికించే కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాంచందర్‌రావు హాజరై ప్రధాని మోది కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించిన అనంతరం రాచందర్‌రావు మాట్లాడుతూ కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న వాళ్లందరు దేశాభివృద్ధి కోసం ప్రజాస్వామ్యాన్ని కాపాడేందు నిత్యనూతన చైతన్యంతో ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. మోది పాలనలో 9లక్షల ఉద్యోగాలు కల్పించారని, కోటిన్నర ఉద్యోగాలను సృష్టించడం జరిగిందన్నారు. కేవలం 9 సంవత్సరాలల్లో 7ఐఐటీలు, 7ఐఐఎంలు, 16 ఎయిమ్స్, 1043 యునివర్సిటీలను స్థాపించారని గుర్తు చేశారు. అభివృద్ధి, దేశప్రగతి కోసం మరో సారి బిజెపీకే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, వెంకటేష్‌గౌడ్, ప్రభుగుప్త, యువ మోర్చ రాష్ట్ర నాయకులు రాజునేత, యువమోర్చ నాయకులు అయ్యప్ప రెడ్డి, భరత్ తాటి, హర్షిత, శివాజి, గంగా, ఉపేందర్ యాదవ్, అరవింద్, శ్రీనాథ్, సాయి, శ్రీకాంత్, చరణ్, రోహన్, ప్రభు, ఆశ, బిజెపీ నాయకులు రామువర్మ, వీరన్న, పోచయ్య యాదవ్, సుబ్బారావు, దాడిగ సందీప్, మణి, జమ్మికుంట వేణు, బండ శివారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



షబ్బీర్‌అలీని సన్మానిస్తున్న అక్బర్

**మలక్‌పేట, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రజలసంక్షేమకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి షేక్ అక్బర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన షబ్బీర్ అలీని ఆయన మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారుడిగా నియమించడం హర్షణీయమని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమంకోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.